www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 8 నవంబర్ 2024



అనగాని సత్యప్రసాద్ పర్యటన వాయిదా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ నెల 10, 11 తేదీల్లో తిరుపతి జిల్లా ఇంఛార్జ్ మంత్రి, రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ తిరుపతి జిల్లాలో పర్యటించాల్సి ఉండగా ఆ పర్యటన వాయిదా పడింది. ఈనెల 11వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశలు జరుగుతున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా పర్యటనను వాయిదా వేసుకున్నారు. తదుపరి పర్యటన షెడ్యూల్ ను త్వరలోనే వెల్లడిస్తానని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన పత్రికా ప్రకటనను అమరావతి నుంచి విడుదల చేశారు.

రాజకీయ అడ్డా..!

తిరుచానూరు 'పిఎసి' నిర్మాణానికి గ్రహణం
పుష్కరిణి పక్కన నిర్మాణాలు నిలుపుదల
కొత్త ఛైర్మన్ చొరవతో గ్రహణం వీడేనా..?

పిఎసి భవనాలు నిర్మించాలని చదును చేసిన ప్రాంతం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుచానూరుకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పుష్కరిణి పక్కన దక్షిణం వైపున పాత పోలీసు స్టేషన్ ఉన్న ప్రాంతంలో దాదాపు ఎకరా స్థలంలో పబ్లిక్ అమినేటి సెంటర్ కొత్త భవనాలు (పిఎసి) నిర్మించాలని భావించారు. టిటిడి పాలకమండలి అనుమతితో రూ.23 కోట్ల రూపాయలను కేటాయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో గుత్తేదారుకు పనులను అప్పగించారు. 40 ఏళ్ల క్రితం నిర్మించిన పాత భవనాలు శిథిలావస్థలో ఉండడంతో వాటిని తొలగించారు. తీరా శిథిలాల తొలగింపుతో ఎకరాపైనే విస్తీర్ణంలో స్థలం కనిపించడంతో ఆక్రమణదారుల కన్ను కుట్టింది. ఈ స్థలం తమదంటూ పనులకు ఆటంకం కలిగించేలా కొంతమంది రాజకీయ నాయకులు తమ అడ్డాగా మార్చేసుకున్నారు. దీంతో గుత్తేదారు పనులు చేయకుండా నిలిపేశారు. నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న బిఆర్ నాయుడు ఈ విషయంలో చొరవ చూపి నిర్మాణాల కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీపద్మావతి అమ్మవారు నెలకొన్న ప్రాంతం తిరుచానూరు. ప్రతిరోజూ 30 నుంచి 35వేల మంది భక్తులు దర్శనానికి వచ్చి వెళు తుంటారు. ఓ రకంగా అమ్మవారిని చూసిన తరువాతనే శ్రీవారిని దర్శించుకోవడం కొంతమంది భక్తులకు ఆనవాయితీ. ఒకప్పట్లో చిన్న కుగ్రామమైన తిరుచానూరు అమ్మవారి కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు విస్తరించడంతో ప్రస్తుతం మేజరు పంచాయితీగా వెలుగొందుతోంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరింత విస్తరించాలని టిటిడి భావించింది. భక్తులకు మరెన్నో సౌకర్యాలకు కల్పించేందుకు ప్రణాళికలు వేశారు. అందులో బాగంగా అమ్మవారి పుష్కరణి దక్షిణం వైపున పాతపోలీసు స్టేషన్ ఉన్న ప్రాంతంలోనూ సుమారు ఎకరా స్థలంలో 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని తొలగించి, అక్కడ కొత్త భవనాలు పిఎసి (పబ్లిక్ అమినేటి సెంటర్) నిర్మించాలని భావించారు. ఆ భవన సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు అసరమైన క్యూలైను విస్తరణ, కల్యాణకట్ట, లగేజి సెంటర్, చెప్పులు స్టాండ్, మొదటి ఫ్లోర్‌లో పూర్తిగా హెల్త్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన పరిపాలన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వెనువెంటనే ఉన్నతాధికారులు, పాలకమండలి అనుమతితో 23 కోట్ల రూపాయలు కేటాయింపు కూడా చేశారు. అందుకు సంబంధించి టెండర్లు పిలిచి, గుత్తేదారుడికి (కాంట్రాక్టరుకు) ఈ ఏడాది ఫిబ్రవరిలో పనులు అప్పగించారు. కాంట్రాక్టరు సైతం శిథిలావస్తులో ఉన్న భవనాలను కూలదోచి, ఆ ప్రాంతాన్ని మొత్తం చదును చేశాడు. విశాలమైన ఖాళీస్థలం ఏర్పడింది. దీంతో స్థానిక రాజకీయ నాయకులకు ఆ స్థలంపై కన్నుపడింది. పంచాయతీలోని కొంతమంది సహకారంతో నకలీ పత్రాలు సృష్టించి, ఈ స్థలంల మాది, మాకు హక్కు ఉంది. టిటిడి నిర్మాణాలు చేపట్టడం సరైనది కాదని అడ్డుకున్నారు. దీంతో కాంట్రాక్టరు పనులు ఆపేశారు. దీన్నిపై రాజకీయ ఒత్తిళ్లు రావడంతో అధికారులు మిన్నకుండిపోయారు. పూర్తిగా చదును చేసి ఆ ప్రాంతాన్ని ప్రయివేట్ పార్కింగ్ వ్యక్తులు ఆక్రమించుకుని, ఆ స్థలంలో వాహనాలు నిలిపి, డబ్బులు వసూళ్లు చేసుకుని, జేబులు నింపుకుంటున్నారు. ఐనా టిటిడి అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండడం గమనార్హం.

పంచాయతీ అధికారులు ఆక్రమణదారులకు అండగా ఉన్నట్లు భోగట్టా. కొత్తగా కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు గడుస్తున్నా స్పందించకపోవడం గమనార్హం. వీటి నిర్మాణంతో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఈ భవన సముదాయం నిర్మాణానికి మొదట్లోనే రాజకీయ ఒత్తిళ్లతో అడ్డుకోవడం బాధాకరం. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చొరవతో కొత్తగా ఏర్పడిన టిటిడి పాలకమండలి, చైర్మన్ చొరవ చూపి రాజకీయ ఒత్తిళ్లను దూరం చేసి, ఆ సమస్యను పరిష్కరించి, ఆ స్థలాన్ని టిటిడికి అప్పగించి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు భక్తులు, స్థానికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

తిరుపతి మూడేళ్ల అభివృద్ధిపై...

డిష్యుం..డిష్యుం..!

న్యాయవాది దినకరన్ నియామకంపై అభ్యంతరం
స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరపాలని వైసిపి పట్టు
మున్సిపల్ వాహనాలకు జియో ట్యాగింగ్ పెండింగ్
అరుపులు కేకలతో మున్సిపల్ కౌన్సిల్



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కౌన్సిల్ సమావేశం రెండోసారి ఎస్‌వి సెనెట్ హాల్లో అరుపులు, కేకలతో గురువారం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మూడేళ్ల అభివృద్ధిపై వైసిపి, కూటమి కార్పొరేటర్ల మధ్య డిష్యుం డిష్యుం అన్న స్థాయిలో చర్చ నడిచింది. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులతో పాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం విచ్చేశారు. మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో అజెండాలో 15 అంశాలను తీర్మానాన్ని ప్రవేశపెట్టగా 14 అంశాలు ఆమోదం పొందాయి. ఒక అంశం అయిన మున్సిపల్ వాహనాలకు జియో ట్యాగింగ్ చేయడానికి ప్రైవేట్ ఏజెన్సీకి ఇచ్చే పద్ధతి ధర ఎక్కువ ఉండటం వల్ల ఆ అంశాన్ని పెండింగ్లో పెట్టాలని వైసీపీ కార్పొరేటర్లు ఎక్కువమంది డిమాండ్ చేయడంతో ఈ అంశాన్ని కౌన్సిల్ పక్కన పెట్టడం జరిగింది.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ముందుగా కూటమి పార్టీకి చెందిన సంధ్య యాదవ్ గత మూడు సంవత్సరాల వైసిపి పాలనలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివద్ధి జరగలేదని, కేవలం అవినీతిమయం సాగిందని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో ప్రజల భూములు తీసుకొని టిడిఆర్ బాండ్లు ఇవ్వలేదని, ఇందులో అవినీతి తప్ప అభివద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు .దీనిపై వైసీపీ కార్పొరేటర్లు ఎస్కె బాబు, నరేంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి పార్టీకి చెందిన ఆరణి సంధ్య యాదవ్ ఈ విధంగా మాట్లాడడం తగదని చెప్పడంతో టిడిపి కార్పొరేటర్ ఆర్ సి మునికష్ణ వాదోపవాదులకు దిగారు. వారికి సర్ది చెప్పడానికి ఎక్కువ సమయం పట్టింది. వైసిపి కార్పొరేటర్ ఎస్కె బాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం టైంలో ఎంతో అభివద్ధి జరిగిందని గుర్తు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన న్యాయవాది దినకరన్‌ను తమకు చెప్పకుండా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. దీనిపై టిడిపి కార్పొరేటర్ ఆర్సి మునికష్ణ, ఆరని సంధ్య యాదవ్ అభ్యంతర వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం మున్సిపల్ న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డిని ఎలా నియమిస్తారని వారు ప్రశ్నించారు. దీంతో మరోసారి వాదోపవాదాలు జరిగాయి. కూటమి పార్టీకి చెందిన కార్పొరేటర్ నరసింహా చారి మాట్లాడుతూ మంచినీళ్ల గుంట మొత్తం కలుషితమైందని ఆధారాలతో సహా తాను నిరూపిస్తే మున్సిపల్ కమిషనర్ దానిపై శ్రద్ధ తీసుకోలేదన్నారు.

ఆర్ సి మునికష్ణ మాట్లాడుతూ తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు 50 డివిజన్ల అభివద్ధికి కట్టుబడి ఉన్నారని, అన్ని డివిజన్లలో పనులు జరిగేందుకు తొమ్మిది కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మేయర్ తో పాటు కార్పొరేటర్లకు స్వేచ్ఛ ఈ కూటమి ప్రభుత్వంలోనే వచ్చిందన్నారు. ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిఆర్ బాండ్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి దష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకెళ్లానన్నారు. రాజకీయాలకు అతీతంగా తిరుపతి నగరాభివృద్ధి జరగాలన్నారు.

ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందన్నారు. తిరుపతిలో జరిగే అభివద్ధి అందరికీ ఆదర్శం కావాలన్నారు. నగరంలో కూరగాయల మార్కెట్ వెళ్తే ఎక్కడపడితే అక్కడ షాప్ లు పెట్టడంతో అపరిశుభ్రంగా ఉందని సరి చేయాలన్నారు. హోటల్స్ లో ఆహార పదార్థాలు సరిగా ఉండడం లేదని, అధికారులతో కూడిన టాస్కోర్స్ బందం ఏర్పాటు చేయాలన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ బందం ఎప్పటికప్పుడు నగరంలో తిరుగుతూ హొటల్స్ ని తనిఖీ చేస్తే ప్రజలకు మంచి ఆహారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎన్ మౌర్య, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ 'లా'
కళాశాలల దందా : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్ లా సెట్ రాసి ర్యాంక్స్ పొందిన విద్యార్థులు వెబ్ ఆప్షన్ ద్వారా ఆయా కళాశాలల్లో సీటు పొంది చేరడానికి వచ్చిన విద్యార్థులకు తిరుపతిలో కొన్ని ప్రైవేట్ లా కళాశాలలు అనేక కారణాలు చెప్పి ఆ విద్యార్థులు చేరకుండా తిప్పి పంపేస్తూ, మిగిలి పోయిన సీట్లను ఇతర రాష్ట్ర విద్యార్థులకు మేనేజమెంట్ కోటా కింద అమ్ముకుంటూ దందా నడుపుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి విమర్శించారు. ఇలాంటి కళాశాలలపై కఠినంగా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల కిందట జిల్లా లోని ఈశ్వర్ రెడ్డి లా కళాశాల ఇదే మాదిరిగా కళాశాల బోర్డు పెట్టుకొని సీట్లు అమ్ముకుంటు ఎలాంటి తరగతులు నిర్వహించకుండా, ప్రమాణాలు పాటించకుండా దందా నడిపే పరిస్థితిని గమనించి బార్ కౌన్సిలింగ్ తనిఖీలో అక్రమాలు బయటకు వచ్చిన నేపథ్యంలో ఆ కళాశాల అడ్మిషన్స్ ను రద్దు చేసిన విషయాని గుర్తు చేస్తున్నామన్నారు. ఇలాంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'అమ్మ' పేరుతో ఓ మొక్క

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని రామ్ అకాడమిక్ కాలేజ్ కరస్పాండెంట్ ఎం మధుసూదన్ పిలుపునిచ్చారు. గురువారం ఎంఆర్ పల్లిలోని న్యూ బాలాజీ కాలనీ రామ్ అకాడమీ కాలేజ్ నందు కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ సారథ్యంలోని నెహ్రూ యువ కేంద్ర సహకారంతో పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లా యూత్ ఆఫీసర్ ప్రదీప్, డిస్టిక్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ బాబు రెడ్డి సూచనల మేరకు అమ్మపేరుతో ఓ చెట్టు నాటండి అంటూ అవగాహన కల్పించారు. బయోడైవర్సిటీ కమిటీ కోఆర్డినేటర్ పి అమర్నాథ్, కాలేజ్ కరస్పాండెంట్ ఎం. మధుసూదన్, భారతి సోషల్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శిఎస్ ఎన్ రాజా పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూకు పాల శంకర్ అభినందలు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎన్నికైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ సహకార శాఖ కాకినాడకు చెందిన మసకపల్లి రంగనాయకులు, తిరుమల స్థానికుడు పాలశంకర్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూకు శాలువతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ టీటీడీలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను బోర్డు దష్టికి తీసుకెళ్లి సవరించే విధంగా చర్యలు చేపడతానని వెల్లడించారు.



ముక్కంటీశుని దర్శనానికి విచ్చేసిన అఘోరాకు సాంప్రదాయ దుస్తులు చుట్టి దర్శనం కల్పించిన పోలీసులు

ముక్కంటి సన్నిధిలో...

భద్రతా వైఫల్యం..!

శివాలయంలో అఘోరీ హల్‌చల్
పెట్రోల్‌తో నిప్పంటించుకునే యత్నం
సాంప్రదాయ దుస్తుల్లో ముక్కంటి దర్శనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అఘోరి రాకతో ముక్కంటి సన్నిధిలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. సనాతన ధర్మం పేరిట తాను ధర్మ పోరాటం చేస్తున్నాననీ, అవసరమైతే ఆత్మార్పణ చేసుకుంటానని అఘోరీ తనకు తానుగా సోషల్ మీడియా వేదికగా స్టేట్ మెంట్లు ఇస్తూ వస్తోంది. రెండు రోజుల కిందట ఏపీలోని ఓ టోల్ ప్లాజా వద్ద హంగామా సష్టించింది. తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ గోల చేసింది. తీరా బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యక్షమై పెట్రోల్ క్యానుతో హైడ్రామాకు తెరదీసింది. అయితే అఘోరీ చేతిలోని లైటర్ నిజంగానే వెలిగి ఉంటే శ్రీకాళహస్తీశ్వరాలయంలో పెను ప్రమాదమే జరిగి ఉండేది. పెట్రోల్ వెంటనే మండి అతివేగంగా వ్యాపించే ఇంధనం. ఈ క్రమంలో అఘోరీతోపాటు కారుకు మంటలు అంటుకుని ఉంటే రద్దీగా ఉండే శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఎలాంటి ప్రమాదం జరిగి ఉండేదో ఊహించవచ్చు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఓ మచ్చ కూడా వచ్చేది. ఆలయ రెండో గేటు శివయ్య గోపురం నుంచి అఘోరీ కారును ఎలా అనుమతించారు? ఆమె కారులో పెట్రోలు క్యానును పెట్టుకొని తిరుగుతుంటే ఎందుకు తనిఖీలు చేయలేదన్న అనుమానాలు భద్రతా వైఫల్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. హిందూత్వ శక్తుల ప్రమేయంతోనే అఘోరి సనాతన ధర్మం పేరిట సంచలనాలకు తెరతిస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏమైతేనేం అఘోరీని ఆలయ అంబులెన్సులో మహిళా కానిస్టేబుల్ చేత బలవంతంగా ఎక్కించి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ఘటనపై ఆలయ అధికారుల నుంచి ఎటువంటి ఫిర్యాదూ రాలేదనీ, ఎలాంటి కేసూ నమోదు చేయలేదని సిఐ తెలిపారు.

సాంప్రదాయ దుస్తుల్లో ముక్కంటి దర్శనం

నగ్నంగా ముక్కంటి దర్శనానికి వచ్చి భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో వెనుదిరిగిన అఘోరీ గురువారం రాత్రి తిరిగి సాంప్రదాయ దుస్తుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనమిచ్చింది. ఆలయ అధికారులు ఆమెకు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో అఘోరీ శ్రీకాళహస్తి క్షేత్ర పర్యటన వివాదాల అనంతరం ప్రశాంతంగా ముగిసింది.

అంతరాయం లేని విద్యుత్ సరఫరానే లక్ష్యం

నూతన సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవంలో సిఎం

ప్రజాశక్తి తిరుపతి సిటీ

గృహ, యాత్రికుల, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారుల నుండి నానాటికీ పెరుగుతున్న డిమాండ్ మేరకు మెరుగైన, నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం ట్రాన్స్కో కు సంబంధించిన పలు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం, శంకుస్థాపన శిలా ఫలక ఆవిష్కరణలు వర్చువల్ విధానంలో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తాళ్లయ్యపాలెం సిఆర్డిఏ పరిధిలో 400/220 కేవీ జిఐఎస్ సబ్ స్టేషన్ ను సంబంధిత మంత్రులు, కార్యదర్శి తదితర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి గురువారం ప్రారంభించి, పలు జిల్లాలకు సంబంధించిన కొత్త సబ్ స్టేషన్లకు శంకు స్థాపన, ప్రాంభోత్సవాలు వర్చువల్ విధానంలో నిర్వహించారు. తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, సిఎండి ఏపీఎస్పీడిసీఎల్ తిరుపతి సంతోష్ రావు, ట్రాన్స్ కో -ఎస్ఈ కరుణాకర్, ఎస్ఈ ఏపీఎస్పీడిసీఎల్ సురేంద్ర నాయుడు తదితర అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. తిరుపతి జిల్లాలో తూకివాకం 132/33 కేవీ సబ్ స్టేషన్‌కు చెందిన రూ. 76.89 కోట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, శిలా ఫలక ఆవిష్కరణ ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. శంకుస్థాపన చేసిన సబ్ స్టేషన్ల నిర్మాణం ఒక సంవత్సరం నాటికి పూర్తి చేయాలని అన్నారు. గతంలో 2004 లో మిగులు కరెంట్ ఉండేలా ప్రభుత్వ పనితీరు ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందనీ, కోట్ల రూపాయల బకాయిలు పెట్టారన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 132 కెవి రేణిగుంట సబ్ స్టేషన్ నుండి చంద్రగిరి డిసి లైన్ సామర్థ్యం పెంపుదల, ప్రస్తుతం ఉన్న 132 కెవి రాచగన్నేరి నుండి చంద్రగిరి ఎస్.సి లైన్ వరకు ఉన్న కేబుల్ లైనింగ్ సాంకేతిక పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ఈ ప్రాజెక్టు అమలు ద్వారా తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, రేణిగుంట మండలాలు, సుమారుగా 50వేల మంది వినియోగదారులు లబ్ధి పొందనున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూకివాకం జడ్పిటిసి సుబ్రహ్మణ్యం రెడ్డి, సర్పంచ్ శివ, ట్రాన్స్కో ఈఈలు శ్రీనివాస్, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

తిరుమల డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి- తిరుమల, రేణిగుంట

తిరుమలలోని కాకులమాను దిబ్బ వద్ద ఉన్న డంపింగ్ యార్డును గురువారం ఉదయం టీటీడీ నూతన ఛైర్మన్ బి.ఆర్.నాయుడు పరిశీలించారు. చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త విభజన, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వీజీవో సురేంద్ర పాల్గొన్నారు. చంద్రగిరిలోని పులివర్తి నాని నివాసానికి విచ్చేసిన బిఆర్‌నాయుడును నాని దంపతులు మర్యాదపూర్వకంగా ఆతిథ్యం ఇచ్చారు.

గల్లా ఫ్యామిలీని మర్యాదపూర్వకంగా

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ఛైర్మన్ బి ఆర్ నాయుడు తిరుపతి సమీపంలోని అమర రాజా కంపెనీ నందు గల మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి స్వగృహానికి విచ్చేసి గల్లా అరుణ కుమారి , గల్లా రామచంద్ర నాయుడు, గల్లా జయదేవ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు , అనంతరం గల్లా ఫ్యామిలీ బి ఆర్ నాయుడును ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన గల్లా అరుణ కుమారి స్వీయ చరిత్ర పుస్తకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ఛైర్మన్ బి ఆర్ నాయుడు కి అందించారు. వారు 1000 రూపాయలు డబ్బులు వెచ్చించి పుస్తకాలను తీసుకున్నారు. అదేవిధంగా గల్లా అరుణ కుమారి పుస్తకాలు అమ్మడం ద్వారా వచ్చే మొత్తాన్ని పేద విద్యార్థుల చదువుల కోసం ఉపయోగిస్తున్నందుకు గాను వారు గల్లా అరుణ కుమారి ని అభినందించారు.


గల్లా అరుణకుమారి, పులివర్తి నాని దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

పెచ్చులూడుతూ...

శిథిలావస్థలో 'సంపు'

పట్టించుకోని అధికారగణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)


పెచ్చులూడి ఇనుప చువ్వలు కనిపిస్తున్న దృశ్యం

దాదాపు 35 ఏళ్ల కిందట ప్రజలకు నీటి అవసరాలను తీర్చేందుకు నిర్మించిన సంపు అది. కాలానుగుణంగా శిథిలావస్థకు చేరుకుంది. అయినా దాని స్థానంలో నూతన సంపును నిర్మించాలన్న ఆలోచన పాలకులకు గాని, అధికారులకు గాని ఇప్పటివరకూ కలగలేదు. దీని పర్యవసానం ప్రజారోగ్యంపై పడనుంది. శిథిలావస్థకు చేరిన సంపుపై భాగం నుండి పెచ్చులు ఊడి కింద పడుతున్న అదే సంపు నుండి ప్రజా అవసరాల కోసం నీటిని సరఫరా చేస్తున్నారు. ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా... మంగళం పరిధిలోని మంగళం గ్రామపంచాయతీ మంగళం క్వార్టర్స్ లో సంగతి.

మంగళం క్వార్టర్స్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో 25 ఎకరాలలో మంగళం క్వార్టర్స్ ఏర్పాటు అయింది. ఆనాటి మంగళం క్వార్టర్స్ ప్రజల తాగునీటి అవసరాలకు సంపులను నిర్మించారు. మంగళం క్వార్టర్స్ లోని రామాలయం సమీపంలో నిర్మించిన సంపు నేడు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కాంక్రీట్ పెచ్చులు సంపు పైభాగం ఊడి నిల్వ అవుతున్న నీటిలో పడుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజల అవసరాలకు సరఫరా చేసే నీటి శుభ్రత విషయంలో ఏ మాత్రం నియమ నిబంధనలు పాటించడం లేదు. సంపు పైభాగంలో ఇనుప చువ్వలు కంటికి కనబడుతున్నా, కాంక్రీట్ చిన్ని చిన్ని బాగాలుగా సరఫరా చేసే నీటి సంపులో పడిపోతున్నా పట్టించుకునే నాధుడే లేదు. ప్రజలకు సరఫరా చేసే నీటి శుభ్రత విషయంలో అధికారుల అలసత్వంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులైన శిథిలావస్థకు చేరిన సంపు స్థానంలో నూతన సంపును నిర్మించి శుభ్రమైన నీటిని మంగళం క్వార్టర్స్ ప్రజలకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

35 ఏళ్ల క్రితం నిర్మించిన సంపు

ఘనంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వ్యవస్థాపక దినోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో కుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డీఈవో కెవిఎన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం వలన విద్యార్థులలో తమ జీవన విధానంలో వచ్చిన మార్పులను తీసుకురావొచ్చున న్నారు. జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, పరిశుభ్రతపై అవగాహన పొంది, ఆచరిస్తున్నామని విద్యార్థులు డీఈవోకు వివరించారు. అడ్వాన్సుడ్ కోర్సు పూర్తి చేసిన స్కౌట్ మాస్టర్లకు డీఈవో సర్టిఫికెట్స్ అందించారు. ఫ్లాగ్ స్టికర్లను విద్యార్థులు అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ జయరామయ్య, ట్రైనింగ్ అధికారి వెంకటేశ్వర్లు, స్కౌట్ మాస్టర్లు, అధికారులు మునిరత్నం, వెంకటేశు, రామకృష్ణ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ మండల పరిధిలో గల వివిధ జెడ్పీ హైస్కూల్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే, ఫ్లాగ్ డే, విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఆ తరువాత ఫ్లాగ్ డే సెలబ్రేషన్‌ని జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా పుత్తూరు డిఎస్పి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటేశ్వర్లు, గైడ్ కెప్టెన్ సుకన్య, గైడ్ లీడర్ జోష్ణ, కావ్య, యువశ్రీ, కవిత, స్కౌట్ లీడర్ మహీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యపురస్కార్ అందుకున్న శ్రీనివాసులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విజయవాడలోని రాజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శ్రీకాళహస్తి బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ విద్యార్థి శ్రీనివాసులు రాజ్యపురస్కార్ అవార్డును అందుకున్నారు. గుంటూరులోని తాడికొండలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర శిక్షణా కేంద్రంలో ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచి 28వ తేదీ వరకు జరిగిన రాజ్యపురస్కార్ టెస్టింగ్ క్యాంపులో స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులు ఉత్తీర్ణుడయ్యారు. ఆ మేరకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శ్రీనివాసులును స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఫోన్లో అభినందించారు.

వీఆర్‌వోకు ఘన సన్మానం

వీఆర్‌వోను సన్మానిస్తున్న తహశీల్దార్, సిబ్బంది

ప్రజాశక్తి-పెళ్లకూరు: మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం చెంబెడు నుంచి బదిలీపై వెళుతున్న విఆర్‌వో రవిచంద్ర నాయుడును పలువురు ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, వీఆర్వోలు, తోటి సిబ్బంది దుశ్శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. చెంబెడుతో పాటు బంగారంపేట, మరి కొన్ని గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండి తనదైన శైలిలో తన వృత్తి ధర్మాన్ని నిర్వహించి శభాష్ అనిపించుకున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ యువరాజ్, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనకాయలు పంపిణీ

వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: మండలంలోని పాలమంగళం దక్షిణం గ్రామంలో రైతులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపీపీ దివాకర్ చేతుల మీదుగా వేరుశనగ విత్తనకాయలను గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై రైతులకు అందజేస్తున్న వేరుశనగ విత్తనకాయలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుత్తూరు ఏడీఏ రమేష్‌రాజు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు శ్రీరాఘవ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఏపి సివిల్ సర్వీసెల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి పోటీలు విజయవాడలో నిర్వహించారు. తొట్టంబేడు సచివాలయ సర్వేయర్‌గా పనిచేస్తున్న సిద్ధిరాజు శ్రీరామవ, విజయనగరంకు చెందిన ప్రశాంత్‌పై విజయం సాధించి రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానం సాధించాడు. దీంతో త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా రాఘవను తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన రావు, సర్వేయర్ హరినాథ్ అభినందనలు తెలిపారు.

నిబంధనలు పాటించాలి: సీఐ

ప్రజాశక్తి-పెళ్లకూరు: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సీఐ సంగమేశ్వర రావు అన్నారు. గురువారం మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. రికార్డులు పరిశీలించారు. తప్పని సరిగా ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహన దారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు సుధీర్ థాంక్స్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నియోజకవర్గ పరిధిలోని రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలో రూ.77కోట్ల వ్యయంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల కరెంటు కష్టాలు తీర్చేందుకు చంద్రబాబు సర్కార్ ఎల్లప్పుడూ ముందుంటుందని సుధీర్ రెడ్డి అన్నారు.

కార్మికులకు ఉపాధి కల్పించాలి: ఏఐటీయూసీ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నారాయణవనం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్ బాబు,నాయకులు చంద్రబాబు, పురుషోత్తమ రెడ్డి, బాబు, దాము, వెంకటేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి: డీఎస్పీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ నరసింహ ఒమూర్తి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నిపుణులు ఐఎల్ నరసింహా రావు సూచించారు. స్థానిక స్కిమ్స్ కళాశాలలో గురువారం సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ టెక్నాలజీని వినియోగించుకొని కొందరు నేరగాళ్లు ఆన్లైన్ ఫ్రాడ్స్, ఓటీపీ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్టులు, లోన్ అప్స్ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. అదేవిధంగా పార్సెల్ మోసాలు, ఫేక్ వాయిస్ కాల్స్, ఫేక్ వాట్సాప్ కాల్స్, గూగుల్ సెక్యూరిటీ మీద, మెయిల్స్ మోసాలు, పాస్వర్డ్ మోసాలు, డిజిటల్ పుట్ ప్రింట్స్, క్రెడిట్ కార్డు మోసాలు, ఎటిఎం కార్డ్స్ మోసాలుకు పాల్పడుతున్నారని తెలిపారు. వాటి గురుంచి తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డీఎస్పీ నరసింహామూర్తి, స్కిమ్స్ అధినేత మిద్దెల హరి, శ్రీకాళహస్తి రూరల్ సీఐ రవి నాయక్, ఎస్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని శ్రీనివాస పబ్లిక్ పాఠశాలలో గురువారం సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంద్రాతి సుధాకర్, హెచ్ఎం రమణయ్య, ఉపాధ్యాయులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో యూత్ ఐకానిక్ 'యువ తరంగ్ - 24'

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలో ఉత్సాహవంతులైన యువతలో కళాకారులను వెలికితీయుటకూ శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగే వర్సిటీ సాంస్కృతిక ఐకానిక్ ప్రోగ్రాం "యువతరంగ్-24" కార్యక్రమ బ్రోచర్లను గురువారం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వర్సిటీ పరిధిలోని కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సంఘటితం చేసి, వారిలో జాతీయ భావాన్ని పెంపొందించే కార్యక్రమం "యువతరంగ్ - 24"అనీ, ఇందులో వీలున్నంతవరకు అన్ని కళాశాలలో విద్యార్థులు పాల్గొనేందుకు కళాశాలల యాజమాన్యం కృషి చేయాలన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో ఐదు ప్రధాన అంశాలు: మ్యూజిక్, డాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్ ఈవెంట్స్, ఫైన్ ఆర్ట్స్ అని, ఇందులో 27 ఉప అంశాలు ఉంటాయన్నారు. ఇప్పటికే వర్సిటీ కళాశాలలతో పాటు అనుబంధ కళాశాలలు దాదాపు 35 కళాశాలలు ఎన్రోల్ చేసుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్స్, కార్యక్రమం నిర్వాహకుడు, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ గట్టు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ సిఐగా రామకృష్ణ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ సీఐగా వెస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణ గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈస్ట్ సిఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులను అనంతపురం రేంజ్ డీఐజీ విఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రామకృష్ణ గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు.

అవగాహనతో కేన్సర్ అరికట్టవచ్చు: కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారించవచ్చని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా గురువారం స్విమ్స్ ఆసుపత్రి ఎంట్రన్స్ వాల్మీకి విగ్రహం వద్ద క్యాన్సర్ అవగాహన ర్యాలీకి కలెక్టర్, ఎమ్మెల్యే, ఎన్‌యుహెచ్‌ఎం స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరిలు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని క్యాన్సర్‌ను నివారించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రుయా సీఎస్ఆర్ఎంవో డాక్టర్ హరికృష్ణ, స్విమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్ఎంవో డాక్టర్ కోటిరెడ్డి, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, స్విమ్స్ క్యానర్ విభాగ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, మెటర్నిటీ సూపరింటెండెంట్ పార్థసారథి రెడ్డి, అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి, మలేరియా ఆఫీసర్ డాక్టర్ రూపకుమార్, పద్మావతి, మాస్ మీడియా అధికారి బాబు నెహ్రు రెడ్డి, ఒమేగా, టాటా క్యాన్సర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ దివాకర్, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.

యర్రావారిపాళ్యం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గురువారం క్యాన్సర్ నివారణపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: ప్రస్తుత కాలంలో క్యాన్సర్ వ్యాధి గూర్చి అవగాహన అవసరం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి తెలిపారు. కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన దినోత్సవం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, జంతు శాస్త్ర విభాగ ఇన్‌ఛార్జ్ డాక్టర్ శాంసన్ రాజు, అధ్యాపకులు డాక్టర్ వెంకట కృష్ణయ్య, డాక్టర్ షర్మిల, క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులు తెలియజేశారు.

దొరవారిసత్రం: క్యాన్సర్ వ్యాధిని కట్టడి చేద్దాం అని డాక్టర్ చంద్రకళ అన్నారు. గురువారం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, హెల్త్ డిజిటల్ మైథిలి, స్టాఫ్ నర్స్ వనజ, ఎల్‌టి మురళి, ఏఎన్ఎం వెంకమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు వేరొక చోటుకు తరలించండి

- ఎక్సైజ్ అధికారులకు సీపీఎం, సీపీఐ వినతి

ఎక్సైజ్ అధికారులకు విన్నవిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం పక్కనే ఉన్న మద్యం షాపును వేరొక చోటికి మార్చాలని సీపీఎం, సీపీఐ నాయకులు గురువారం ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. పుత్తూరు ఎక్సైజ్ కార్యాలయంలో పరిస్థితిని, ప్రస్తుతం నిర్వహిస్తున్న మద్యం షాపు ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆర్ వెంకటేష్, నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, సిపిఐ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి మహేష్ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండలంలోని కట్టకింద వెంకటాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 1983- 1984 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. తిరుచానూరు రోడ్డులోని హోటల్ అనంతా రెసిడెన్సిలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 2013వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా కట్టకింద వెంకటాపురం హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఇప్పుడు 10సంవత్సరాల తర్వాత రెండవ ఆత్మీయ సమావేశంతో ఆనందంగా, ఉత్సాహంగా కుటుంబ సమేతంగా జరుపుకున్నామన్నారు. చిన్ననాటి ఎన్నో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలాన్ని మరిచిపోయి చిన్నపిల్లల మైపోయామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తమ తమ కుటుంబ సభ్యుల్ని పరిచయం చేసుకుంటూ తమ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను, సుఖాలను చెబుతూ ఉద్వేగంగా.. ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. ఆనందోత్సవాల నడుమ సమావేశం జరిగింది. సమావేశం అందరి సహకారంతో టి. ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర నాయకులు చల్లా చంద్రయ్య, చార్టెడ్ అకౌంటెంట్ టి వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్నారై చంద్రశేఖర్ రెడ్డి, ఇంజనీర్ కిరణ్ కుమార్, టీచర్లు ఉషారాణి, సురేష్ కుమార్, అరుణ, విమల, భువనేశ్వరి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు దారి సమస్య పరిష్కారం

రైతులతో మాట్లాడుతున్న తహశీల్దార్ జనార్దన్ రాజు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: చాలా కాలంగా అపరిష్కృతంగా వున్న రైతుల పొలాల దారిసమస్య టిడిపి మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి చొరవతో పరిష్కారమైందని స్థానిక చిట్టేచెర్ల పంచాయతీ తుమ్మచేనుపల్లి రైతులు తెలిపారు. పొలాల దగ్గరికి వెళ్ళటానికి దారి సమస్యలు ఉండడంతో రైతులు టీడీపీ మండల అధ్యక్షులు బెల్లంకొండ మురళి దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించిన ఆయన తహశీల్దార్ జనార్దన్ రాజుకు తెలిపి పరిష్కరించాలని విన్నవించారు. కన్వీనర్ మురళి స్వయంగా గురువారం తహశీల్దార్‌ను, రెవెన్యూ సిబ్బందిని తీసుకెళ్లి దారి సమస్యల్ని పరిష్కరించారు. రైతులు గత కొన్ని సంవత్సరాల నుంచి వున్న దారి సమస్య పరిష్కారం కావడంతో టిడిపి కన్వీనర్ బెల్లంకొండ మురళికి, తహశీల్దార్ జనార్దన రాజుకు,రెవెన్యూ సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

టీటీడీ ఛైర్మన్‌కు ఎమ్మెల్యే ఘన స్వాగతం


అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే నాని దంపతులు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(తిరుపతి రూరల్): టీటీడీ ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుపతి రఘునాథ రిసార్ట్స్‌లోని ఎమ్మెల్యే పులివర్తి నాని నివాసానికి విచ్చేసిన టీవీ5 అధినేత, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకి ఎమ్మెల్యే దంపతులు గురువారం ఘన స్వాగతం పలికారు. టీవీ5 అధినేత, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడుకు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్ర మంలో తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వైకుంఠం శ్రీధర్ నాయుడు, మధు, బిరుదుల భాస్కర్ రెడ్డి, కత్తి సుధాకర్, ఒంటి మునిశేఖర్ రాయల్, శ్రీనివా సులు, పరంధామ యాదవ్, ముదిరాజ్ చంద్ర, చిరంజీవి రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెవిరెడ్డి అవినీతి పరుడని ప్రమాణం చేసిన టీడీపీ నేతలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి చేయలేదని శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రమాణం చేయగలవా..? అంటూ చంద్రగిరి టీడీపీ నేతలు సవాల్ విసిరారు. గురువారం శ్రీనివాస మంగాపురంలో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి పరుడని ప్రమాణం చేయడానికి చంద్రగిరి మండల టీడీపీ నేతలు వచ్చారు. ఐతే టీటీడీ నిబంధనలు ఉండటంతో అక్కడ అధికారులు ప్రమాణం చేయడానికి అనుమతి ఇవ్వలేదు, దీంతో కల్యాణ వెంకన్న ఆలయం పక్కనే ఉన్న వినాయకస్వామి ఆలయం వద్ద చెవిరెడ్డి అవినీతి పరుడని టీడీపీ నేతలు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుమారరాజారెడ్డి, రమేష్ రెడ్డి, దశరథ నాయుడు, మునిరత్నం రాయల్, ఎస్ గౌస్ బాషా, చంద్రశేఖర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, వినోద్ రెడ్డి, ఎజి పల్లి బాల, సునీల్, ఎల్లయ్య, వినోద్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

విదేశాల్లో వ్యాపారవేత్తలు కావడం గొప్పవిషయం

- నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

గ్రోసరీ స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విదేశాల్లో వ్యాపార వేత్తలు కావడం గొప్ప విషయం అని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న నగరి ఎమ్మెల్యే లోవా స్టేట్‌లో ప్రవాసాంధ్రులైన చిత్తూరు జిల్లాకు చెందిన వారి ఇండియా మార్ట్ గ్రోసెరీ స్టోర్‌ను గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు ఆరి విద్యాధరి, సురేఖ, రంజిత్, కవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడు పల్లి పంచాయతీ కురవకనేరి గ్రామానికి చెందిన కోగిల ఓసురయ్య కుమారుడు నందకిషోర్(12) అనే విద్యార్థి గురువారం అదృశ్యమయ్యాడు. శ్రీకాళహస్తి పట్టణంలోని వివేకానంద స్కూల్లో 7వ తరగతి చదువుతున్న నందకిషోర్ గురువారం ఉదయం ఇంటి నుంచి స్కూల్‌కి వచ్చాడు. స్కూల్లో పుస్తకాల బ్యాగ్ పెట్టి వెళ్లిపోవడంతో స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు కంగారుపడుతూ చుట్టుప్రక్కల వెతికారు. ఆచూకి లభించకపోవడంతో శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుపతి నుంచి తిరుచానూరు రైల్వే స్టేషన్ల మధ్య హీరో హోండా షోరూంకు సమీపంలో రైలు పట్టాలపై ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనిని గుర్తుపట్టటానికి సెల్ ఫోన్ ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మృతుడు గుండు కొట్టుకుని ఉన్నాడు, బట్టలు నలుపు తెలుపు గడ్ల ఫుల్ షర్ట్ నసీం కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. మృతుడు గురించి వివరాలు తెలిసినవారు 9440627638, 8688546060 , 9490767675 నెంబర్లలో రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణం లోని జెట్టిపాలెంకు చెందిన సతీష్, అతని కుటుంబ సభ్యులపై కత్తితో దాడి చేసిన నిందితుడు ముని కుమారను గురువారం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ముని కుమార్ పట్టణంలోని టూరిస్ట్ బస్టాండ్ వద్ద సంచరిస్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కి తరలించి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి హత్యాయత్నానికి వాడిన కత్తి, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సిఐ గోపి తెలిపారు.

గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ మండలం అవిలాల సమీపంలోని వింటేజ్ హోటల్ దగ్గర ఒక గుర్తు తెలియని మహిళ మృతిచెందింది. వయసు దాదాపు 40 నుండి 50 సంవత్సరాల మధ్య ఉంటారని ఎంఆర్ పల్లి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతురాలి వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులకు తెలపాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్‌టీసీ బస్సు

- ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): మండలంలోని కళ్యాణి డ్యాం తిరుపతి- భాకరాపేట రోడ్డు మలుపు వద్ద గురువారం ఉదయం ఏపీఎస్ఆర్టీసీ బస్సు స్కూటర్ను ఢీకొన్న ప్రమాదంలో స్కూటరిస్టు గోపికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం ఉదయం చిన్నగొట్టిగల్లు మండలం చెట్టేవారిపాలెంకు చెందిన గోపి, భాకరాపేట నుంచి తిరుపతికి వెళుతున్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు కళ్యాణి డ్యాం మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో గోపి కుడికాలు, కుడి చేతికి తీవ్రగాయాలయ్యాయి. గోపీని మెరుగైన చికిత్స కోసం ఆటోలో తిరుపతి ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిత తెలిపారు.

హెచ్చరిక

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా, మా క్లయింటు తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, జయ నగర్, డోర్ నెం. 19-9-36/3రు గల ఇంటిలో యుండు కె.గంగిరెడ్డి గారి భార్య కె.మాలవిక గారికి రిజిస్టర్ విక్రయ దస్తావేజు తేది 25-05-2009, డాక్యుమెంటు నెం. 3733/2009 ద్వారా యక్కాల శ్రీరామ శేషమ్మ మరియు యక్కాల పద్మావతి వద్ద విక్రయం పొందియున్నారు. తేది 02-08-2024న నేను సదరు దస్తావేజును జెరాక్స్ తీసుకొనుటకు గాను జయనగర్, తిరుపతికి వెళుతుండగా దారిపోయినది. సదరు విషయమై తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్ నందు తేది 04-11-2024న ఫిర్యాదు చేయగా, సదరు పోలీసు వారు "నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ను జారీ చేసియున్నారు. సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల, యెవరికైనా అభ్యంతరములు కోర్టు అటాచ్మెంట్, డిపాజిట్, తగాదాలు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 3 రోజులలోపు ఈ దిగువ తెలిపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. అనంతరం వచ్చు అభ్యంతరములు ఆక్షేపణలు పరిశీలించబడవు.

SCHEDULE

All that the Semi-Finished Triplex House with Built Up ARea of 1685.0 sq. feet, (In Ground First Floor and Second Floors) along with Land Admeasuring 163.8 sq. yards or 136.93 sq. mtrs. Duplex House bearing No.5, and Plot Number are de- marcated and sanctioned by the Grama Panchayat as plot No. 252 (Part), In Block No. 231, in Sy. Nos. 146 (P), 156 and 157, of MEGA's VISTA VILLAS OF LAHARI ESTATES situated at Bachupally Village, Pragathi Nagar Gram Panchayat, Qutubullapur Mandal, Ranga Reddy District, Sub-Distirct: Qutubullapur Dist & Regn.District: Ranga Reddy District and bounded as follows: **BOUNDARIES FOR PLOT No. 252 (PART)** North: 30'-0" wide road, South Plot No. 252 Part, East: Plot Nos. 251 (Part) and 252 (Part), West: Plot Nos. 252 (Part) and 253 (Part) **BOUNDARIES FOR DUPLEX HOUSE No.5** North: 30'0" Wide Road, South: Plot No. 18 East: Plot No. 6, West: Plot No. 4

NATTA BHARGAVA, B.Com., B.L.,
Advocate
D.No. 1-6-784/2, Indira Nagar,
Tirupati - 517 501, Tirupati District,
Ph: 9912738147

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI
O.S.No. 31/2020

Karumanchi Chandraiah & another ...Plaintiffs
V/s
M.Sankar Reddy & 2 others ...Defendants

NOTICE TO DEFENDANTS No.1 TO 3

1. M.Sankar Reddy,
2. M.Sumathamma, W/o M.Sankar Reddy
3. M.Somasekhar Reddy, S/o M.Sankar Reddy

All are R/at D.No.800-40-190, Tata Nagar, Tirupati Town & District.

Please take notice that the plaintiff filed the above suit for the grant of permanent injunction and the matter is posted for your appearance before the above said Hon'ble Court on **20-11- 2024** at 10:30AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided Ex-Parte.

Hearing Date: 20-11-2024
(By Ordet of the Court)
M. VIJAYA SEKHAR
Advocate for Claim Petitioner, Tirupati

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI
O.S.No. 29/2020

R.Bhagyasekhar Reddy & another ...Plaintiffs
V/s
M.Sankar Reddy & 2 others ...Defendants

NOTICE TO DEFENDANTS No.1 TO 3

1. M.Sankar Reddy,
2. M.Sumathamma, W/o M.Sankar Reddy
3. M.Somasekhar Reddy, S/o M.Sankar Reddy

All are R/at D.No.800-40-190, Tata Nagar, Tirupati Town & District.

Please take notice that the plaintiff filed the above suit for the grant of permanent injunction and the matter is posted for your appearance before the above said Hon'ble Court on **20-11- 2024** at 10:30AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided Ex-Parte.

Hearing Date: 20-11-2024
(By Ordet of the Court)
M. VIJAYA SEKHAR
Advocate for Claim Petitioner, Tirupati

IN THE COURT OF THE Addl. SENIOR CIVIL JUDGE OF TIRUPATI
E.A.No. 74/2022, O.E.P.No. 95/2012
O.S.No. 630/2009

Doddareddy Rambhupal Reddy ...Petitioner/Claim Petitioner
V/s
Margadarsi Chit Fund Pvt., Ltd., (D.Hr)/Plaintiff & 7 others ...Respondents

NOTICE TO DEFENDANTS No.5

K.Sudhakar S/o K.Siddaiah, Flat No.405, V.N.R. Plaza, Kennedy Nagar, Tiruchanoor Road, Tirupati

Please take notice that the Claim petitioner filed the above petition and the matter is posted for your appearance before the above said Hon'ble Court on **19-11-2024** at 10:30AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided Ex-Parte.

Hearing Date: 19-11-2024
(By Ordet of the Court)
M. VIJAYA SEKHAR
Advocate for Claim Petitioner, Tirupati

IN THE COURT OF THE Addl.SENIOR CIVIL JUDGE OF TIRUPATI
E.A.No. 75/2022, O.E.P.No. 95/2012
O.S.No. 630/2009

Doddareddy Rambhupal Reddy ...Petitioner/Claim Petitioner
V/s
Margadarsi Chit Fund Pvt., Ltd., (D.Hr)/Plaintiff & 10 others ..Respondents

NOTICE TO DEFENDANTS No.7

K.Sudhakar S/o K.Siddaiah, Flat No.405, V.N.R. Plaza, Kennedy Nagar, Tiruchanoor Road, Tirupati

Please take notice that the Claim petitioner filed the above petition and the matter is posted for your appearance before the above said Hon'ble Court on **19-11-2024** at 10:30AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided Ex-Parte.

Hearing Date: 19-11-2024
(By Ordet of the Court)
M. VIJAYA SEKHAR
Advocate for Claim Petitioner, Tirupati